పాలవాన

శ్రీ శ్రీరంగం నారాయణబాబు

పాత్రలు:

రఘునాథరావు	....	కథానాయకుడు
శారద	....	కథానాయిక
అవధానులు	....	శారద తండ్రి
సౌభాగ్యమ్మ	....	రఘునాథరావు తల్లి
సుభద్రమ్మ	....	శారద తల్లి
రామన్న	....	ముష్టివాడు

[మేము ద్రావిడులము. ద్రావిడులు ద్రాక్షిణాత్య దేశానికి చెందినవారు. ఏనాడో ఆంధ్రదేశం వలసవచ్చి, అనేక తెగలు ఆంధ్రులలో కలసి విలీనమైపోయినట్లు, వీరుకూడా ఆంధ్రులైపోయారు. అందులో మూడు తెగలు: ఒకటి పేరూరు ద్రావిడులు—వీరే పెద్ద ద్రావిడులు—దిమిల ద్రావిడులు, ఆరామ ద్రావిడులు అని. కడపటి రెండు తెగలవారిని చిన్నద్రావిడులంటారు. అందుకు కారణం, గోదావరిదాటుతె అగ్నిహోత్రాలారిపోతాయని, అట్లు ఆరిపోవడం శిష్టత్వానికి నిగ్గుతగ్గుతుందని. నదిని దాటకుండా, బ్రాహ్మణ్యానికి భంగం వాటిల్లకుండా, పేరూరులో ఉండిపోయినవారు పెద్దద్రావిడులు. ఆరామంలో నివాస మేర్పచుకున్నవారు ఆరామ ద్రావిడులు. గోదావరి దాటి, ఎలమంచిలి ప్రాంతంలో దిమిలలో కాపురం ఏర్పరచుకున్నవారు దిమిలద్రావిడులు. పెద్ద ద్రావిడులు యీపన్ మాత్రం చుల్కనగ మమ్మలను చూస్తారు. ఇచ్చిపుచ్చుకోడాల్లోకూడా మా ఆడుపిల్లలను వాళ్లు చేసుకుంటారు కాని, వారి పిల్లల్ని మా కివ్వరు......

మేము దక్షిణదేశంనుంచి రావడంనుంచి దాక్షిణాత్యుల ఆచారాలు, అలవాట్లు మాలో చూచాయగా కనబడతాయి. ముఖ్యంగా మాలో ఎవరైనా మరణిస్తే, వారికోసం ఆ పదిరోజులు, అహోరాత్రం విలపించడమే కాకుండా, మనిషి మరణించిన ఆరుమాసాలవరకు, దినోదయవేళ, దినసావసానవేళ, కుటుంబానికి చెందినవారు పెరట్లో కొబ్బరిచెట్లకింద, చెంబులతో నీరు తీసుకెళ్ళి, కళ్ళకు నీళ్ళు రాసుకుంటూ, ఓ ఘంటైనా ఏడవాలి. ఇది పెద్దద్రావిడులలో జరుగుతున్న ఆచారం.

పోయినవారికోసం ఏడవడం మా ఆడువారు యించుమించు ఒక కళగా తయారుచేశారు. అలా రోదించేవారిలో కొందరు ఘనాపాటీలుంటారు. వారు ఏడుస్తూ ఉంటే, పరామర్శ కొచ్చినవాళ్లు కడపరాయి హృదయంకలిగినవారైనా, విలాప భణితులు వింటే, చంద్రోపలంలా ద్రవించక తప్పదట. నాకు తెలిసినంతమట్టుకు, మా అమ్మమ్మ కాసీ సోమయాజుల అమ్మన గారు, ప్రతిభావంతంగా ఏడిచేవారు. మా బంధువుల్లో ఎవరైనా పోతే, ఆమెను తప్పక తీసికెళ్లి, ఏడిపించి మరీ పంపేవారు. ఒకప్పుడు ఆవిడకు దత్తపుత్రుడు మరణిస్తే ఆవిడ విలాపమాధురులు విందామని పేరి కాశీనాథశాస్త్రి, మహామహోపాధ్యాయ తాతా రాయుడు శాస్త్రివారు వచ్చి ఏడుపు విని, మెచ్చుకొని మరీ వెళ్ళారట.

ఈ యితివృత్తం, భారత జనసభాపార్థుడు పాంచజన్యం పూరించగా గాంధిమహాత్ముని సారధిత్వమున భారతావని సత్యాగ్రహ మహాసంగ్రామములో దూకి, విద్యాలయాలు న్యాయస్థానాలు బహిష్కరించి, శిబిప్రముఖులకు తుల్యమైన త్యాగాన్ని చూపించిన మహోదయ దినాలు. ఆనాటి ఉత్సాహం, భావోద్వేగం అనన్యసామాన్యం. ఇక చదవండి నాటిక.]

సుభ: రండి, రండి సౌభాగ్యమ్మగారు. ఎప్పుడు రావడం? ఏమిటి? ఊరకరారె పెద్దలు? పల్లెటూరివారు పట్నవాసం వెళతారు కాని, పట్నవాసంవారు పల్లెటూరు పనిలేకుండా రారే? చిత్రంగా ఉంది.

సౌభా: ఏం సుభద్రవదినా, కులాసాగా ఉన్నారా? ఎంతకాలమైంది మిమ్మల్ని చూచి? యింతకు సోమిదేవమ్మ వదవోతున్నావుగా? చూచిపోదామని.

సుభ: శారదా! అత్తయ్యకు మంచినీరు పట్టుకొచ్చియ్యి. ఏమిటో, వదినా! యజ్ఞం చెయ్యడమంటే ఎంత డబ్బుండాలి? మేము అసలు బీదవాళ్లం, వైదిక వృత్తికూడా యిప్పుడు పూర్వంలా లేదు. ఊళ్లోవాళ్లు సహాయం చేస్తానంటే ఏమాత్రంచేస్తారు? మీ అన్నయ్య చెబితే వినరు, పందిళ్లు పాకలు వేయించేస్తున్నారు.

శార: అత్తా! యిదిగో మంచినీళ్లు!

సౌభా: చిలకలా ఉన్నావె తల్లీ! అత్తా అనిపిలిస్తే ప్రాణం లేచొచ్చింది!

సుభ: దీని పెండ్లి యింకా ఒకటి ఉండనే ఉంది. చిటికోటి సంసారం. మీ అన్నయ్య వైదికమే చేస్తూ ఉన్నా, పద ముగ్గురుపిల్లల్ని కనిపెంచి, పెద్దవాళ్లను చేశాను. దీనికికూడా మూడు ముళ్లుపడిపోతే?

సౌభా: అందుకే వచ్చాను వదినా! ఈ రోజుల్లో, చిన్నా పెద్దా ఏమిటి? అంతా ద్రావిళ్లమే. దొంతపాదులాంటి నీసంసారం చూస్తే ముచ్చటేస్తుంది. వంశం, సంప్రదాయం, చెప్పేదేమిటి!

సుభ: మీ అన్నయ్య వస్తున్నంటే నా కళ్ళల్లో నేమిటి వదినా! గంతి మరీ యిస్తాను—పిల్లని.

సౌభా : నీ దగ్గర దాపరికానికేముంది. నా మనస్సు నీకు చెబుతున్నా. మా వాడి పెళ్లి విషయంలో ముఖ్యంగా నాకు రెండు కోరికలున్నాయి. మీ పిల్లనిస్తే ఆ రెండు కోరికలు కూడా తీరుతాయి. పిల్లలు దొరకరనా? కో అంటె కోటి ముంది. ఏమిటా అంటె? యింతవరకు మా పిల్లల్ని మీరు చేసుకోవటమెగాని, మీ పిల్లల్ని మా కివ్వడం లేదుగా?

సుభ : ఏమిటో. ఆ రోజుల్లో పెద్దలు ఆచారం అల్లా పెట్టారు. కాని యీ రోజుల్లో యివన్నీ ఏమిటి వదినా. ఎందుకమ్మా, నేనేమైనా అంటె మీ అన్నయ్య నామీద విరుచుకు పడతారు.

సౌభా : మా అబ్బాయి దేశభక్తుడు. గాంధిగారి శిష్యుడు. స్వరాజ్యంకోసం చదువుకూడా మానేసి పనిచేస్తున్నాడు. ఏ రోజు జైలుకి వెళతాడో కూడా చెప్పలేము.

సుభ : అవునమ్మా. మా ఊరులాంటి కుగ్రామాల్లోకూడా, గాంధి గారంటె శ్రీమన్నారాయణుని అవతారం అని కొలుస్తున్నారు.

సౌభా : అందుకు సందేహమేమిటి. మా వాడికి పెద్ద ద్రావిడుల యింటి పిల్లను చేయడమెకాకుండా, అగ్గినిప్పులాంటి ఆహితాగ్నుల యింటి పిల్లను చేద్దామని మొదటి కోరిక. యిక రెండవదన్నావ?

సుభ : పిల్ల రంభలా వుండాలి అంటేనా? మా శారద కేమిటి లోటమ్మా? పల్లెటూరి పిల్లకాబట్టి సోకులు వగలు తెలియవు. మడితడి ఆచారంలో నాకంటె ఎక్కువ. అందుకే వాళ్ల నాన్న కదంటె పంచప్రాణాలు.

సౌభా : రంభ. ఊర్వశి. నాకెందుకమ్మా. అన్నయ్య అందుకేకదా యజ్ఞం చేస్తున్నారు. నీలాంటిది కావాలి నాకు వదినా. పదముగ్గురు పిల్లల్ని కన్నావు. ఒక్క పిల్లకేనా గంటెడు పోతపాలుకాని, డబ్బాపాలుకాని ఎరుగవు. అది నాకు కావలసింది.

సుభ : మా పిల్లలకి సరిపోవడమే కాదు, అగ్రహారంలో తల్లి లేని బ్రాహ్మణ పిల్లల్ని ఎంతమందినో, పాలిచ్చి పెంచాను. తల్లి పాలు తాగని పిల్లలకి తల్లిదండ్రులమీద ఏమి అభిమానం వుంటుందమ్మా?

సౌభా: నీ కడుపు చల్లగ నీవు వెయ్యేళ్ళు వర్ధిల్లాలి. తల్లిని ప్రేమించనివాడు దేశాన్నేమి ప్రేమిస్తాడు. తల్లులకు తల్లి దేశం.

సుభ : గవర్నమెంటు ఉద్యోగస్తులు పోలీసువాళ్ళు డబ్బాపాలు తాగినవాళ్లనె నా నమ్మకం.

సౌభా: మా బాగా చెప్పేరు వదినా. మా అబ్బాయికి పుట్టే పిల్లలు దేశభక్తులు కావాలి. అంటె వాళ్లు తల్లిపాలు తాగిపెరగాలి. అందుకు నిన్ను మించినవాళ్ళు మన ద్రావిళ్ల జాతిలో లేరు. నీ కూతురు శారద, యీ విషయంలో తల్లిని పోల్తారు ఆడపిల్లలు. అదే నా రెండో కోరిక. అందుకె మీ సంబంధం కోసం పాకులాడుతున్నా.

సుభ : ఆడవాళ్ళం మనం ఎంత అభిమానాలు పడితె ఏం లాభం, మొగాళ్ళు హర్షించాలి. అందులోకి మీ అన్నయ్యకు రోజు రోజుకి చాదస్తం ఎక్కువైపోతున్నాది. యిక యజ్ఞంకూడా చేస్తె అడిగావ?

సౌభా : అన్నయ్య నా కోరిక తీరిస్తె నన్ను ఏం చెయ్యమన్నా చేస్తాను.

సుభ : నాకు నమ్మకంలేదు. వచ్చేవేళయింది. కాస్త మంచినీళ్లు పుచ్చుకొని సేదదీరు. ఆమాటేదో, ఆయనచేతె అనిపించుకుని వెళుదువుగాని.

[అవధానులు ప్రవేశం]

అవధా: ఏమిటే, ఏం చేస్తున్నావు? కొంప మునిగింది. ఊళ్ళో కొద్దో గొప్పో తప్ప గాడిదకొడుకులు ఒక్కడు సహాయం చేసేట్టు కనపడలేదు. అన్ని ఊళ్లకు పత్రికలుకూడా పంపించేశాను. మనకి గంగాప్రవేశమె గతనుకుంటాను. శారద పెళ్ళికోసం అట్టిపెట్టిన పొలం ముక్కకూడా అమ్మేసినా ఒడ్డునిపడం. ఏమాత్రం వస్తుంది, మహావస్తే రెండువేలు. ఊరివాళ్ళ సహాయం ఒక వేయికంటె ఎక్కువ ఉండదు ఎంత తన్నుకుచచ్చినా. యిక ఏడువేలుండాలి? ఏం చెయ్యడం? ప్రాయోపవేశమే గతిలా కనపడుతున్నాది.

సుభ : ఏమిటండి ఆ కేకలు! బాగుండదు. పట్నంనుంచి సౌభాగ్యమ్మగారు వచ్చారు. ఆవిడవింటె, ఏమనుకుంటారు?

అవధా: ఏమిటి? వకాల్తీచేస్తూ చనిపోయాడు రఘునాథరావుగారు ఆయన భార్యా? అబ్బ చిన్నద్రావిళ్ళుకదటె.

సుభ: ఆహా. అతురాల ఆవిడె.

అవధా: ఎందుకొచ్చారేమిటి?

సుభ: సమ్మంధంకోసం.

అవధా: యీ ఊళ్ళో ఎవరు చిన్నద్రావిళ్లు లేర?

సుభ : యిస్తే మన శారదని చేసుకుందామని.

అవధా: ఛీ. ఏం దౌర్భాగ్యపు మాట్లాడావె. ఆచారంలేంది చిన్న ద్రావిళ్ళ కివ్వడం. పెండ్లికాకపోతె నూతిలోనో, గోతిలోనో పారేస్తానుగాని ఆ శషభిషలు పనికిరావు.

సుభ : పోనీ బావుండదు ఆవిడ వింటె. గట్టిగా అనకండి. ఆవిడ పెరట్లో శారదతో మాట్లాడుతున్నాది. అదిగో వస్తున్నది కూడా.

సౌభా: ఏం అన్నయ్య, కులాసాగా ఉన్నారా?

అవధా: ఎప్పుడొచ్చావమ్మా. ఎన్నాళ్ళకెన్నాళ్ళకు. నీ భర్త మహా గొప్పవాడు. వకాల్తీచేసి రెండుచేతుల ఆర్జించేవాడు. వేద పండితులను పిలిపించి, సదస్సులుచేయించి, వాళ్ళకి పుష్కలంగా ముట్టచెప్పేవాడు. వైదికులకింద ఎంతడబ్బు ఖర్చుచేసేవాడు చెప్పలేంగద. ధర్మరాజనెవారు అంతమంది ఆయన్ని. నేనెప్పుడు పట్నంలో మా గురువుగారిదగ్గర వేదాధ్యయనం చేసేవాణ్ణి, ఎప్పుడు చూడ్డానికి వెళ్ళినా, తాంబూలంలో విచ్చురూపాయి పెట్టి యిచ్చేవాడు. ఆ రోజుల్లో రూపాయంటె ఎంత కిమ్మత్తో నీకు తెలుసు?

సౌభా : అవునన్నయ్య. రూపాయికి పదిమానికల బియ్యం యిచ్చేవారు. ఒక వారంపాటు సంసారమంతటికి యథేచ్ఛగా సరిపోయిది.

అవధా : సౌభాగ్యమ్మా, పోయేసరికి ఓ రెండులక్షలు ఉంటుందా ఆయన ఆర్జన?

సౌభా : ఉంటుందిగాని మాకు మిగిలిన దేమీ లేదు. అంతా దానాల కింద, ధర్మాలకింద ఖర్చు అయిపోయింది.

అవధా : అదేమిటమ్మా, విద్యోరంగా ఆర్జించాడే.

సౌభా : ఆర్జిస్తే నేం, రెండు చేతుల ఖర్చు చేశారు.

అవధా : అంతా వైదికులకింద ఖర్చుపెట్టాడేమ్మా. మహారాజు!

సౌభా : ఆయన పోయేసరికి ఒక పాతిక వేలు నగదు, లక్షరూపా యలు చేసె ఆ పెద్దయిల్లు మిగిలాయి.

అవధా : అయితే నేంలె ఒక్క కుఱ్ఱవాడుగా?

సౌభా : అబ్బాయి బి. ఏ. చదువుతూ, సత్యాగ్రహంకోసం గాంధి గారు మానేమన్నారు కదా అని చదువు మానేశాడు. దేశం కోసం పాటుపడుతున్నాడు. చిన్నవాడైనా వయస్సుకి, ఒల్లమాలిన కీర్తి, ప్రతిష్ఠా ఊళ్లో.

అవధా : గాంధిమహాత్ములు నారాయణాంశ సంభూతులు. దేశం కోసం మహ కష్టపడుతున్నారు. పరమేశ్వరుడు కరుణిస్తె స్వరాజ్యం లిప్తలో వస్తుంది. మీ అబ్బాయిపేరు తరుచు పత్రికల్లో పడుతూ ఉంటుంది. మరి ఎంతవాని కడుపున పుట్టాడు.

సౌభా : నే నొమాట చెప్పాలని ఉంది. మీరు కోపం తెచ్చుకో నంటే?

అవధా : చెప్పమ్మా, కోపమెందుకు.

సౌభా : మీ శారదను మావాడి కివ్వాలి. అడిగేందుకే వచ్చాను. మీ కేమన్నా సరె.

అవధా : ఆచారంలేదు. పెద్దద్రావిళ్ల పిల్లని చిన్నద్రావిళ్ల కివ్వడం. అందులోకి యజ్ఞంకూడా తలపెట్టాను. సరేమిరా అన్నా వీల్లేదు.

సౌభా : మీరు చేయబోయే యజ్ఞానికి నన్ను ఏసహాయం చెయ్య మంటే అది చెయ్యడానికి సిద్ధంగావున్నాను.

అవధా : కుదరదమ్మా, కుదరదు. అదే నీవొచ్చిన పనైతే వెళ్లొచ్చు. ఈపూట యిక్కడ భోంచెసి మరీ వెళ్లాలి సుమా! కోపం తెచ్చుకోకు.

సుభ : వదినా, వేడినీళ్ళు కాగాయి స్నానానికి లేండి, వంట అయిపోవచ్చింది.

అవధా : లే అమ్మా! లే!

(సౌభాగ్యమ్మ వెళ్లాక)

సుభ : ఏమిటండి మీ మాటలు? ఎన్ని సంబంధాలు చూసినా ఒకటీ దొరక లేదు. పిల్ల చూస్తే అగ్గజంగా కనిపిస్తున్నాది. తలపెట్టిన యజ్ఞం యాగం ఎల్లా అవతాయి. అన్నిటికీ అలా మూర్ఖత్వం వహిస్తే. యింతకు కులభ్రష్టులా ఏమిటి. కొంచెం ఆలోచించి మరీ మాటాడండి.

అవధా : అయితే పిల్లనమ్ముకోమంటావటే? ఆ సొమ్ము నే నొక్క గవ్వకూడా తిన్ను.

సుభ : మనం తింటామ ఏమిటండి. అంతా భగవంతునికి అర్పిస్తున్నాం. లేకపోతే యిప్పుడు యజ్ఞం ఎలా సాగుతుంది? యజ్ఞం చెయ్య లేకపోతె ఎంత రసాభాసో ఆలోచించి మరీ చెప్పండి. చాలక యిచ్చుకోవాలి బోలెడంత.

అవ : ఆచారం లేంద ఎల్లా ఒప్పుకోను? నన్ను పరమేశ్వరుడు వరీ క్షిస్తున్నాడు.

సుభ : అయితే మన వృత్తికే భంగం వస్తుంది. ఒప్పుకుంటే పదివేలు ఆవిడచేతనే పెట్టిస్తా. పెళ్ళి అయిపోతుంది. మడిచెక్క మిగు ల్తుంది. ఊళ్లోవాళ్లిచ్చినది మిగుల్తుంది. మీ యిష్టం తరవాత.

అవ : ఆవిడ పదివేలు యిస్తుందంటావ?

సుభ : మనసంబంధం అంటె ఎంతో మొగ్గుగా ఉంది. యింతకు యిస్తేనె.

అవ : అయితె నీ యిష్టం. పెళ్ళి ఎవ్వరికి తెలియకండా వాళ్ల ఊళ్లో దేవాలయంలో జరిగిపోవాలి. నేనిక యీ విషయం లోకి రాను. నువ్వు మాటాడు. పదివేలు మనకిచ్చాక పెళ్లి చేసి పారేదాం.

సుభ : మీరూరుకోండీ, నేను లోపటికెళ్లి మాటాడి చక్కా వస్తాను.

అవ : పదివేలకు కానీ తగ్గేందుకు వీల్లేదుసుమా.

సుభ : అల్లాగేలెండి.

(సుభద్రమ్మ లోపలికిపోయి కొద్దిసేపటిలో తిరిగి వస్తుంది.)

సుభ : మనం చెప్పిన ప్రతి విషయానికి ఒప్పుకుంది. వాళ్ల దగ్గర యిప్పుడు నగదులేదట. వాళ్ల కుఱ్ఱవాడికి తెలియకుండా కొంప తాకట్టుపెట్టి మూడు రోజుల్లో వచ్చి కరుకులు కుమ్మరిస్తానంది.

అవ : ఒసే, నీ యిల్లు బంగారంగాను! నీకు ఒకనగ, నాణెం, చేయిస్తానులే ఊళ్ళోవాళ్ళు యిచ్చినదాంతో. సోమయాజి నుంచి సోమిదేవి అవడంకాదే, సోమిదేవినుంచే సోమయాజి అవుతున్నాడు.

* * * *

సౌభా : యిదేమిటి అన్నయ్యా? అకాలవర్షంలా అనుకోకుండా వచ్చారు చల్లగ. యీరోజు మాకు పెద్దపండుగన్న మాటే. శారద కాపురానికొచ్చిన యీ రెండేళ్లలోను ఒక్కమారు కూడా మీరురాలేదు, మాయింట్లో విస్తరి వేసుకో భోంచెయ్యలేదు. శారదా! మీ నాన్నగారు రాకరాక వచ్చారు. కాళ్లు కడుక్కొనేందుకు నీళ్లు తే అమ్మా.

అవ : ఎందుకమ్మా అక్కరలేదు, యీ అరుగుమీద కూర్చొని యిలాగ వెళతా.

సౌభా : యింట్లోకికూడా రారా? మేమేమంత నేరం చేశా మన్నయ్యా. అంటరానివాళ్ళమా! మీరు పిల్లనిచ్చుకున్నారు కద. దానిముఖం చూసేనా రండి యింట్లోకి ఓమారు.

శారద : యిదిగో నాన్నా కాళ్లు కడుక్కొనేందుకు నీళ్ళు.

అవ : అమ్మా కులాసాగా ఉన్నావ? మీ అమ్మ నిన్నెంతో అడిగింది.

శారద : ఏమిటో నాన్న, మోచేతి దెబ్బ మొగుడింటి కాపురం అన్నారు.

అవ : అల్లాగనకె తల్లీ! లోపలకి పద.

శాభా : ఏం పట్నంలో పనిమీదవచ్చి యిల్లా వచ్చార ?

అవ : నాకు పట్నంలో పనేమిటమ్మా ? యిన్నాళ్లు గాంధిగారు మా గొప్పవారనుకున్నాం. యిప్పుడు తెలిసింది. వర్ణాశ్రమ ధర్మాలు మంటగలపడానికి పుట్టాడని. కాకపోతే పంచములకు దేవాలయ ప్రవేశమేమిటమ్మా.

శాభా : దేము డందరికి ఒకటేగద అన్నయ్యా !

పఅ : అమాత్రం తెలియకే, పెద్దలు శిష్టాచారమని పెట్టారా? ఏ జాతివాళ్లు ఎట్లావుండాలో ఎప్పుడో జరిగిపోయింది. అలా ఉండితీరవలసిందె.

శాభా : కాలంతోపాటు ఆచారాలుకూడా మారాలిగా ?

అవ : నీయంత వేదాంతం నాకు తెలియదుకాని ఒకేమాట ఖచ్చితంగా చెబుతున్నాను. నా మాటకు మరి తిరుగుండకూడదు. యీ ఊళ్లో ఏ దేవాలయంలో శారద పెళ్లి యింకో, ఆ దేవాలయపు ధర్మకర్తలె నాకు ఉత్తరంరాశారు.

శాభా : ఏమని ?

అవ : నీ కొడుకు మాలమాదిగలను తీసుకొని యీ రోజు దేవాలయంలో ప్రవేశిస్తాడని, దాన్ని అరికట్టమని.

శాభా : ఎవరు అరికట్టగలరు ?

అవ : ఎవరు ఎల్లా చచ్చినా, నా అల్లుడుమాత్రం యిటువంటి పాడు పనికి పూనుకోకూడదు. అసలు చిన్న ద్రావిళ్లకు పిల్లనిచ్చినందుకె నలుగురూ నానోట్లో గడ్డిపెడుతున్నారు. యజ్ఞం చేసినవాడి అల్లుడు జాతిభ్రష్టుడై పోతూవుంటె చూస్తూ ఊరుకోమన్నావ. కులం చెడ్డవాడింట్లో కూతురెల్లా ఉంటుంది చెప్పు. ఉంటె నే నుండనిస్తాన ? వీడికోసం బ్రతికుండగా కూతురితో తెగతెంపులు చేసుకోలేనుకద. అదేదో తేలా లిప్పుడు.

శాభా: సరె, అదంతా మీ అల్లుణ్ణె అడగండి. యిప్పుడె వస్తాడుగ?

అవ : ఉదయం అగ్నిహోత్రం చేసుకువచ్చాను. సాయంత్రం అగ్నిహోత్రం వేళకి యిల్లు చేరుకోవాలి. ఎక్కడా అచమనం ఆయినా చెయ్యను. అయిదు కోసులు నడిచివచ్చాను. మళ్లా నడిచిపోవాలి.

శాభా: నడవడం ఏం ఖర్మం, బండి కట్టిస్తాను.

అవ : బండికూడా ఎక్కదలచుకోలేదు.

శాభా : అదిగో మీ అల్లుడె వస్తున్నాడు, అతన్నడగండి.

[రఘునాథరావు ప్రవేశం]

రఘు : ఓహో, మామయ్యగారొచ్చారె. ధర్మకర్తలు మీ పేర వ్రాశారా? లేకపోతె యిన్నాళ్లూ మా యింటి కొచ్చారు? నా పెళ్లితరువాత యిదే రావడం మళ్లా.

అవ : లోకమంతా కోడైకూస్తూఉంటె వాళ్లు వీళ్లు తెలియ చెయ్యడమెందుకు. పేపర్లోనె పడింది యీ సంగతి. నాఅల్లుడై నటువంటివాడు యిటువంటి దేవతాద్రోహానికి పూనుకోకూడదు. పిల్లానిచ్చామని అయినా కనికరించి, నామాట విని యిఖనైనా విరమించుకో.

రఘు : ఏ గాంధీగారు యిది చేయమని చెప్పారో, సాక్షాత్తు ఆ గాంధీమహాత్ముడొచ్చి, ఒరె అబ్బాయిలు, యిప్పుడు వద్దు యిది—అని చెప్పినా మానను. అటువంటప్పుడు మీరు చెబితె మానతాం? ఎంతమాత్రం మానం.

అవ : గాంధీగారు ఒట్టి అభాజనుడు, దరిద్రుడు. వాడిమాటంటె ఒళ్లు మండుకొస్తున్నాది, వాడి పేరెత్తకు.

రఘు : ఒకప్పుడు తమబోటి శిష్టులంతా, గాంధీగారంటె సాక్షాత్తు శ్రీమన్నారాయణమూర్తి అవతారమని రెండుచేతులు జోడించి మరీ దండంపెట్టారు. యీనాడు హరిజనులచేత దేవాలయప్రవేశం చేయించమంటె అభాజనుడని, దరిద్రుడని తిడుతున్నారు. దరిద్రుడుకాదు, దరిద్రనారాయణుడు. ఆయన శిష్యులం మేమంతా.

అవ : పండువంటి కాపురంసుమా, పాడైపోతుంది. తరవాత నీయిష్టం.

రఘు : పండువంటిదికాదు మేడిపండువంటి కాపురం. పాడైందు కేమిలేదు. ఏనాడో పాడైంది. మర్యాదకోసం బయటపెట్టలేదు.

అవ : అంటే నీవనేదేమిటి—నాకు అర్థం కాలేదు.

రఘు : కాపురానికి వచ్చిననాటినుండి నన్ను న్యూనతపరస్తూనే ఉంది. భర్త యెడల ఉండవలసిన గౌరవం, ప్రేమ, స్నేహం ఏమీలేవు. నన్నెప్పుడు తక్కువగ నీచంగా చూస్తున్నాది. ఏదో పశువుల్లా మాత్రం బ్రతుకుతున్నాం, అంతే.

శాభా : అవునన్నయ్యా. ఒకనాడు వాడిసౌరక్షణ చేయడంగాని, వాడు తిన్నకంచంలో తినడంగాని యిప్పటికి చేయలేదు. కాపురమొచ్చి యిన్నాళ్ళయిందికాని, కోరి చేసుకున్నాను గనుక నోరుమెదపకుండా, నేనే చూస్తున్నాను, వాడి సుఖం, సౌరక్షణ; నేను మాత్రం ఎంతకాలం ఉంటాను. నా ఆరోగ్యం కూడా సమంగా లేదు.

అవ : అవునమ్మా, నాకన్ని తెలుసు. ప్రతిపింజారివాణ్ణి, యింటికి తీసుకొచ్చి, పక్కని కూచోపెట్టుకొని భోంచేస్తే, నా కూతురెకాదు, ఏ బ్రాహ్మణపిల్లయినా, అటువంటివాడి విస్తట్లో తింటుందా. నా కూతురు వంశం ఏమిటె, నేనేమిటె!

శారద : నేను చిన్నప్పటినుంచి మడి తడిలో పెరిగాను. నా కల్లాంటివి పనికిరావని, నేను ఆనాడె చెప్పాను నాన్నా. నామాట వింటెగా ?

అవ : అబ్బాయి, యిన్ని మాటలెందుకు ఆఖరిమాట చెబుతున్నా. నీవు యీ కార్యం విరమించుకోపోతే, నా కూతుర్ని నేను తీసుకెడుతున్నాను. నే బ్రతికుండా మళ్లా యీ గుమ్మం దాన్ని తొక్కనివ్వను. బాగా ఆలోచించుకో.

రఘు : తీసికెళ్లడమే మంచిదనుకోండి. నాకు ఏ అభ్యంతరం లేదు. కాని మాటవరసకు చెబుతున్నా: ఎల్లా తీసికెళ్లగలరు?

అవ : నా కూతుర్ని నే తీసుకెళతానంటే అడ్డేవాడెవడోయి?

రఘు : మీ కూతురవుతెగా ?

అవ : ఓరి అప్రాచ్యుడా ! ఎంతమాటన్నావుర !

రఘు : మా అమ్మ నాకు తెలియకండా, యింటిమీద పదివేలరూపాయిలు అప్పతెచ్చి మీకు యిస్తె మీరు మాకు పిల్లనిచ్చారు. పశువును కొనుక్కొన్నట్లు, కొనుకున్నాం. మీ పిల్లేమిటి ?

అవ : నీతిమాలినవాడ, అందులోది ఒక కానికూడా నేను తిన లేదుర.

రఘు : మీరు తిన్నా నేను సంతోషిద్దును. దేవతాలోత్తు పొత్తు కోసం, కప్పంకింద కట్టారు. నేనా, మీరా నీతిమాలినవారు?

అవ : నీ జిహ్వమీద పుండుపుడుతుంది.

రఘు : నాకు మాతండ్రి యిచ్చిన ఆస్తికింద, యీ యిల్లు ఒక్కటె మిగిలిందనుకున్నాను. యీ భాగంలో మేముండి, తక్కిన యిల్లంతా అద్దెకిచ్చి, ఆ అద్దెమీద మేము బ్రతుకుతున్నాం. మా బ్రతుకులో మన్నుకొట్టారు.

అవ : మమ్మల్ని అడుగుతే లాభమేముంది? మీ తల్లి ఎదురుగుండా వుంది. మీ తల్లినే అడుగు.

రఘు : మా తల్లి అమాయకత్వాన్ని, మీరు దుర్వినియోగం చేశారు. నాకు చెప్పకపోవడంనుంచి, వడ్డీ తన్నుకొచ్చి, యీ మధ్య కొద్దిరోజులక్రితమే కోర్టులో వేలంవేస్తామని, నన్ను తమ్మన మని నోటీసు వచ్చింది.

అవ : కోర్టుకు వెళ్ళి వేలం నిలుపుచేయించి అమ్మకానికి చూపుతె ఎంత డబ్బు వచ్చును?

రఘు : కోర్టులను కూడా బహిష్కరించమన్నారు గాంధిగారు. అంచేత నేను కోర్టుకి వెళ్ళకపోవడంనుంచి తాకట్టు వాకట్టు అయిపోయింది. లక్షరూపాయిల యిల్లు యిరవైవేలకింద పోయింది. అన్నవస్త్ర రోహానాస్తి అయిపోయాం యింతోటి భార్యకోసం. మేమింక పొట్టపోసుకొనేందుకు దేశాలపాలవాలి.

అవ : మిగిలిన ఎనభైవేలు గాంధిగారిని యిమ్మనమనర. తగిన శాస్తయింది.

రఘు : యింతవరకు మీకు మేకమాంసమె యివ్వమనుకున్నాను; నరమాంసం కూడా కావాలని నాకు తెలియదు.

శాభా : అయ్యో! మా కొంపమునిగింది! మా యిల్లు వేలం అయిపోయింది!

రఘు : మామయ్యా, ఒక్కమాట చెబుతున్నాను వినండి. స్వరాజ్యం కోసం యీ ఉద్యమం వచ్చాక, మేము యావన్మంది సర్వం త్యాగంచేసేందుకు సంకల్పించుకున్నాం. అవసరమైతే ప్రాణాలుకూడా తృణప్రాయంగా వదిలె తలచుకున్నాం. అహింసె మా సంసారం. కారాగృహమే మా గృహం. మాకు భార్య ముక్తికాంత. యింక తీసికెళ్లండి పిల్లని.

(రఘునాథరావుగారూ అని బయటనుంచి పిలుపు)

రఘు : పదండి, మీ వెంట వస్తున్నా.

అవ : చూస్తున్నావ, మీవాడి వాలకం. నా యింటికొచ్చి, నాపాదాలు పట్టుకొని, నా పిల్లని చేసుకొని, నానామాటలు నీ కొడుకు అంటూఉంటే చూస్తూ ఊరుకుంటావ!

శాభా : మావాడన్నదాంట్లో సబబు లేకపోలేదు.

అవ : అవును మరి మీ వాడిమాటంటావుగానీ మా మాట అంటావటమ్మ.

శాభా : ఒకవంక పక్క నేరోకవంక కడుపు. ఏమన్నా. కాని పిల్లనిమాత్రం తీసుకుని వెళ్లిపోవద్దని మీ పాదాలు పట్టుకుంటానన్నయ్యా.

ది

భారత లక్ష్మి బ్యాంకు లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు: మచిలీపట్టణం.

సెంట్రల్ ఆఫీసు: మద్రాసు.

(స్థాపితం: 1929) —..— (షెడ్యూల్డు: 1946)

బ్రాంచీలు

మచిలీపట్టణం, గుడివాడ, నూజివీడు, నర్సాపురం, రాజోలు, కొత్తపేట, గవర్నరుపేట (విజయవాడ) కాకినాడ, రామారావుపేట (కాకినాడ), విశాఖపట్టణం, బొబ్బిలి కావలి, గూడూరు, మద్రాసు, విజయవాడ, హైదరాబాదు.

ఫిక్సెడ్ డిపాజిట్లు

ఫిక్సెడు డిపాజిట్లు సం॥కు నూటికి రు. 3–75 మొదలు రు. 4–50 వరకు వడ్డీ రేట్లతో అంగీకరింపబడు చున్నవి.

కరెంటు, సేవింగ్సు, షార్టు నోటీసు, కాల్ డిపాజిట్లు అంగీకరింపబడుచున్నవి.

మా మూడు సంవత్సరముల క్యాష్ సర్టిఫికేట్లు ఒక ప్రత్యేకత.

ధాన్యము, అపరాలు మొదలగు అన్ని సరకుల హామీపై అప్పులు యివ్వబడును.

అన్నిరకములయిన బ్యాంకింగు వ్యాపారములు జరుపబడును.

వివరములకు మా బ్రాంచిలకు వ్రాయ ప్రార్థన:

పి. వి. రాఘవరెడ్డి M. L. C.	సి. ఎన్. సీతారామయ్య, B A.
డైరెక్టర్ల బోర్డు అధ్యక్షులు	సెక్రెటరీ.

మద్రాసు — 11–8–59.

అవ : చేతులు పట్టుకున్నా, కాళ్లు పట్టుకున్నా లాభంలేదు. ఆ మాలవాళ్లతో కలిసి దేవాలయ ప్రవేశంచేసి వచ్చేలోపునే మేము వెళ్ళాలికూడా. యిఖ ఒక్కనిమిషం యిక్కడ విలవ కూడదు. వచ్చేవరకు ఉంటే, అగ్నిహోత్రాలే మైలపడ తాయి. ప్రాయిశ్చిత్తం చేయించుకున్నా ప్రయోజనం ఉండదు. శారద, నీ బట్టలు సర్దుకో, వేగం వెళ్ళాలి.

శారద : బట్టలంటూ ఏమున్నాయి నాన్న. పట్టుచీరల ? బనారస్ చీరల ? ముతగ ఖద్దరు బట్టలేగా.

(తలుపు పిలిచిన చప్పుడు)

శోభా : ఎవరది ? వస్తున్నా. (వెళ్లి తలుపుతీసి) అయ్యో ! బాబు ! యీ దెబ్బలేమిటిర, యీ రక్తం ఏమిటిర, అనుకున్నంతపని జరిగిందే, వాళ్ల చేతులు పడిపోను. అమ్మ ! అమ్మ ! మా బాబుని చంపేశారే పోలీసు ముండాకొడుకులు. చూస్తావేం ? శారద ! బట్టతో బాబు రక్తం తుడువు. నేను వెళ్ళి డాక్టర్ని తీసుకొస్తాను.

అవ : వాళ్లు పూనుకున్న పనికి కొట్టరేమ ? చంపేస్తే బాగుండును. పీడా వాడా కూడా పోవును. దొరల ప్రభుత్వం అంటూ ఉండబట్టి రక్షిస్తున్నారు. శారదా ! మాలముండాకొడుకుల్ని ముట్టుకొని, జాతిభ్రష్టుడై వచ్చాడు. వాణ్ణి ముట్టుకున్నావ యిఖ నా గుమ్మం తొక్కనివ్వను. నీ చేతులు ఖండిస్తా, జాగ్రత్త ! అగు !

శోభా : నీవు మామగారివికావు, మారణదేవతవుకాని.

అవ : తొందరగా నడువు. ఒక క్షణంకూడా యిక్కడ ఆగేందుకు వీల్లేదు. ఏమిటా ఆలోచన ? రాకపోతే ఉండు ! నీకు బ్రతి కుండగానే అక్కడికెళ్లాక ఘటాశ్రాద్ధం చేస్తాను.

శారద : అదిగాదు నాన్న.

అవ : ఊఁ ! నడువు ! నడువు !

శారద : వెళతాన త్తయ్యా ! మన్నించండి !

2

[స్వరాజ్యము సిద్ధించకుండానే, పరుశురామప్రీతి అయిపోయిన భవనంలా, దేశం ఏవస్థా అయి ఏమీ తోచక, మూషికొల్లా త్యాగాలుచేసినవారు జైళ్ళలోంచి బయటబడి, జీవనాధారం కోసం, దిక్కులకు పరిభ్రమించి చీకువాలు దినాలు.

మైలాపురంలో ఓ సందు. అందులో పెద్దభవనం. అందులో అద్దె కున్న అనేక కుటుంబాలు. మేడ ముందుకు బాల్కని, అందులో వెనక రెండు గదుల్లో, రఘునాథరావు శారద కాపురం చేస్తూఉంటారు. శారదకు కొత్తగా ఒక శిసువుపుట్టి మరణిస్తాడు.

రాయలసీమ మహాక్షామము. తగిన ప్రచారం సహాయం జరగ లేదు కాబట్టి బంగదేశ క్షామమే పెద్దదనుకుంటాంగాని, రాయలసీమ క్షామము అంతుదొరకనంత హృదయ విదారకం కూడాను.]

(రఘునాథరావు, దొంగ ప్రవేశం)

శారద : ఛీ, యీ దొంగముండాకొడుకును ఎందుకు తీసుకొచ్చారు ! వీడు పరమ పాపాత్ముడు.

రఘు : దొంగవాడో, దొరవాడో, తెలుసుకున్నాక కద, శిక్షించ డమో, గౌరవించడమో.

శారద : ఏమిటండి ? అన్నిటికి పెడమాటలు ! పెడర్థాలు !

రఘు : అసలు జరిగిందేమిటి ?

శారద : మీరు మూడురోజులు ఆ రాయలసీమ వెళ్ళివస్తానన్నారు కద. మీరు వెళ్లాక...

రఘు : ఏంచెయ్యమన్నావు, రాయలసీమలో క్షామపరిస్థితి, నన్ను స్వయంగా చూచివచ్చి, మా పత్రికలో వ్రాయాలని, సంపా దకుల ఆజ్ఞ. బుద్ధిముట్టకొన్నాక వారు ఏం చెయ్యమంటె అదిచెయ్యాలి.

శారద : ఏమంటె ఏంలెండిగాని, మీరు వెళ్ళినాటిరాత్రి ఆబాల్క నిలో కూర్చుని బాబుకోసం ఏడవడం ప్రారంభించా. రోజు ఓగంటైనా నాదుఃఖం వెళ్ళబుచ్చుకోకపోతె ఎల్లా. తల్లిని కద.

రఘు : రోజూ అంతసేపు అల్లా ఏడుస్తూ కూర్చుంటె బాబు వింటాడా, బ్రతికొస్తాడా ? భగవంతుడు చేసినదాన్ని దిగ మింగడమె.

శారద : అది మాలో ఆచారం అండి.

రఘు : పల్లెటూళ్లో అలాంటివి పనికొస్తాయిగాని, యింత మహా పట్నంలో, ఒకేయింట్లో ఎన్నో కుటుంబాలు నివసించేచోట, యిల్లా విలపిస్తె, ఒప్పుకోరు. సభ్యతకూడాకాదు.

శారద : అందుకే దుఃఖం దిగమింగుకొని రాత్రిపూట, వెక్కివెక్కి ఏడ్చామగాని, నే నెవ్వరికి ఏ ఆటంకం కలిగించలేదు.

రఘు : అయితే ఏం జరిగింది ?

శారద : మెల్లగావచ్చి, వీధిగుమ్మంలో ఆ మెట్లమీద పండుకున్నట్టు పండుకున్నాడు. సమంగా మన బాల్కనికి కిందగ. కొంత సేపుచూసి నే నెవరిని మందలిస్తె, మెల్లిగా ఆ చీకట్లో, సడిలేకండా వెళ్ళిపోయాడు.

రఘు : తలుపులన్నీ వేశాక వీధిమెట్లమీద ఎవరు పడుకుంటే మనకేమి ?

శారద : వీడు దొంగ. చీకటిమాటున యింట్లో ప్రవేసించి మేడెక్కితె, నే నొక్కర్తిని ఏం చేస్తే ఎవరడుగుతారు ?

రఘు : పోనీ, పోయాడుగ.

శారద : అఁ.! పోయాడు! మర్నాడు అదే వేళకు అలాగ ఆ మెట్ల మీద కాచి ఉన్నాడు. నా శోకం వెళ్లబుచ్చుకుంటూ, నా పనేదో నేను చూసుకున్నాక, లోపలికి పోదామని కింద ఆ మెట్లమీదికి చూచేసరికల్లా, దొంగతనానికి కాకపోతే, ప్రతిరోజురాత్రి, ఎందు కక్కడొచ్చి అలా నక్కిఉండటం. అంచేత 'దొంగ' 'దొంగని' కేకలేశాను. యిరుగుపొరుగు విని లోపునె పారిపోయాడు. మళ్లా మర్నాడు వస్తాడని నాకు తెలుసు. ఎదురుగుండా ఉన్న మన ఆంధ్రులతో చెప్పాను. వాళ్లు కాచి, మనింటిప్రాంతానికొచ్చేసరికి పట్టే

కాదు. పోలీసులకు అప్పచెపితే, మీరు విడిపించి అతిథిలా, అల్లుడులా యింటికి తీసుకొచ్చారు. యిన్నాళ్లయి మీరు చేస్తున్న అవమానాలకు యివాళ శిఖరం కట్టారు. మావాళ్ల మీద నామీద ఉండె కార్పణ్యం యిలా తీర్చుకుంటున్నారు.

రఘు: పిచ్చిదాన, నీకు లోకం అంటె తెలియదు. మూర్ఖత్వం రోజురోజుకీ పెరిగిపోతున్నాది. పల్లెటూరి పిల్లకుండే అవగ్రతలన్నీ నీలో పేరుకట్టాయి. కాని యింట్లో కొంచెం అన్నం ఉండేమో చూడు.

శారద: ఎందుకు? నే చూడను!

రఘు: సరే, యిక నిజమేమిటో నీ ముందే చెప్పిస్తాను. నీ పేరేమిటి?

దొంగ: రామన్న.

రఘు: నీ వెక్కడినుంచి వచ్చావు?

రాము: రాయలసీమనుంచి.

రఘు: ఎందుకొచ్చావు?

రాము: అక్కడ కరవొచ్చింది బాబయ్యా. నే నసలే పేదవాణ్ణండి. కరవులో అన్నం లేక నా భార్య, ముగ్గురు పిల్లలు చనిపోయారండి.

శారద: అయితె యిక్కడ ఉద్యోగం చేద్దామని వచ్చావ, ఏమిటి?

రఘు: దేశంకోసం సమస్తం త్యాగంచేసి కారాగారాల్లో బాధలు పడి, కట్టుగుడ్డతో పైకొచ్చిన మా వాళ్లకే ఉద్యోగాలు దొరకలేదు. ఆ పత్రికాధిపతి జాలిపడి నాకీ సహాయ సంపాదకుడిపని యీయకపోతే, నేను వీడిలాగ తయారైయుందును. తరువాత సంధ్యా, నా ఆసే వాళ్లా?

శారద: మీరు చాలా అభిమానపడుతున్నారు, వీడు కారిజన దొంగా ఏమిటి?

రఘు: అయితె, ఎందుకొచ్చావు?

రాము: ఆకలితో నిలువెల్లమండిపోయి, యీ చెన్నపురి మహాపట్నములో పెద్దపెద్ద పూటకూళ్లయిళ్లు ఉంటాయని; వాటిముందు నిలబడి, పుల్లిస్తరాకు విసిరేస్తె పొట్టనింపుకుందామని. మన ఊళ్లోలా యిస్తరాకులుకూడా పైని పారేరు. ఎక్కడో పారేసిన యిస్తరాకుని జిడ్డుకూడా తగల్లేదు.

రఘు: రామచంద్ర. దేశానికి యుద్ధం వచ్చినకంటె గొప్ప అనర్థం, కరవు కాటకాలొస్తె.

శారద: యిది పోటులుకాదె యిక్కడ కెందుకొచ్చావు?

రాము: రావాలని రాలేదండి. పగలల్లా, ఊరల్లా తిరిగి ఎంగిలి మెతుకులుకూడా దొరక్క, ప్రాణం తటపటాయిస్తె, నడిచేందుకు శక్తిలేక మీ వీధి మెట్లమీద ఒరిగిపోయానండి.

రఘు: అయితె ఏం జరిగింది?

రాము: నోరెండిపోయి, నాలుక లాగేసిందండి. ఆ మేడమీంచి, ఆ గుమ్మటంలోంచి ఏదో ధారకురిసిందండి. నోరిప్పే ఉందండి. నా నోట్లో పాలవాన కురిసిందండి. ఏఅమ్మ కరుణించి కురిపించిందో, కడుపు నిండిపోయిందండి. యింతలో ఆ అమ్మగో రొచ్చి కేకలేశారండి. ఎల్లిపోయానండి. ఆ తల్లికి దండమెడుతా. లేకపోతె ఆరాత్రి ప్రాణాలె పోయుండునండి.

రఘు: మళ్లా మర్నాడుకూడా అందుకె వచ్చావ?

రాము: అవునండి. నా అదృష్టం, రెండోరోజుకూడా నా ఆకలి తీరింది. చనిపోయిన మా అమ్మ జ్ఞాపకం వచ్చిందండి. దొంగ దొంగని కేకలేశారండి. భయపడి పారిపోయానండి.

రఘు: పారిపోవడం ఎందుకు?

రాము: దొంగల్ని పట్టుకోలేని పోలీసులు పేదవాళ్ళనే దొంగలని జైల్లో పెట్టేస్తారండి.

రఘు: నేను రైలుదిగి వస్తావుంటే మనవీధిలో వీణ్ణి పోలీసులు పడితే దొంగకాడని హామీయిచ్చి, యితనివల్లనా నీకు నిజం వినిపిద్దామని తీసుకొచ్చా. యిప్పటికైనా కారుణ్యంతో చూడు పాపం యీ పేదవాణ్ణి.

శారద: అయ్యో వీడి ముఖం మట్టించా. వీడు దొంగ అనుకున్నాను. అంతకంటె పరమ పాపాత్ముడు. నాకు వ్యభిచారదోషం కూడా అంటకట్టాడు!

రఘు: యిందులో వ్యభిచారదోష మేముంది?

శారద: ఛీ, ఛీ, మీకంటె దుర్మార్గులను నేను లోకంలో కనివిని ఎరగనండి. మీరుకాక యిదె మరొకడు భర్త అయితే వీడి ప్రాణాలు తీసేవాడె. నామీద పగ మీరిలా తీర్చుకుంటున్నారు. కానీండి ఊరికే పోదు లెండి.

రఘు: పాపాత్మురాల! నావంటి భర్త నీకు పదిజన్మలెత్తినా దొరకదు. నీవు నీ తండ్రి నన్ను పెట్టిన బాధలకు గాంధిగారి శిష్యుణ్ణికాబట్టి, సహనమె మా అస్త్రం కాబట్టి యింతవరకు ఓర్చుకుంటూ వస్తున్నాను.

సరసమైన ప్రీమియం రేటులో
మీ మోటారుకార్లు, మోటారుసైకిళ్లు,
ఇతర మోటారు బండ్లను
భీమా చేయండి.
భద్రత, పొదుపు, సర్వీసులతో కలిసి
చేయుట మంచిది.
మోటార్ ఓనర్స్ మ్యూచుయల్
ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
హెడ్ ఆఫీసు: బెల్గామ్
మద్రాసు బ్రాంచి ఆఫీసు:
334, తంబుచెట్టి వీధి, (హైకోర్టుఎదురు) మద్రాస్-1.
ఆంధ్రప్రదేశ్‌లో బ్రాంచీలు, ఆఫీసులు:
విజయవాడ: 28-10-40బి, గోపాల్ రెడ్డి రోడ్,
గవర్నరుపేట, విజయవాడ-2.
హైదరాబాదు: 4-7-1121/బి, రంగ్ మహల్ రోడ్,
హైదరాబాద్-1.
ప్రతి నగరములోను ఏజెంట్లు, మరియు ఆర్గనైజర్లు కావలెను.

శారద: చెప్పేదేమిటి మీ ఓర్పు! సద్వర్తన! అదినుంచి నే పడుతున్న బాధ పరమేశ్వరునికి తెలుసు. మాకంటె ఒక వాసి తక్కువవాణ్ణి కట్టుకోసేందుకు ఒప్పుకున్నాను. నా వంశం ఎటువంటిది. ఆహితాగ్నులింట పిల్లని. నా కొడుకు చనిపోయేందుకుకూడా కారణం మీరె.

రఘు: ఎల్లాగయ్యానో!

శారద: ఆసుపత్రిలో పురుడు పోయడంనుంచే మా బాబు మరణించాడు. నేను ఆసుపత్రికెళ్లనని ఘొల్లుమని ఏడ్చినా మానారా!

రఘు: నా తల్లి మరణించింది. బ్రతికున్న నీ తండ్రి నీవు మతభ్రష్టువని, గుమ్మం తొక్కనివ్వడు. మరెవ్వరు నాకు లేరు. మారుమూలల నుంచి సామంతులు మొదలుకొని నిరుపేదల వరకు ఆసుపత్రికె వెళతారు. పురళ్లకు ఎంత జాగ్రత్త తీసుకుంటారు వారు; కాని ఖర్చుపెట్టకుండా.

శారద: చెప్పేదేమిటి? మాలకూడు, మంగలి నీళ్ళు, ఎంగిలిచిప్పలు, అక్కడి మైలగాలి తగలడంనుంచె బాబు పోయాడు.

రఘు: నీవు పెత్తి ఆసుపత్రిలో ఉండవలసినదానివి.

శారద: భార్యకు మానభంగం జరిగి ఉండకపోవె. భార్యకు మానభంగం జరుగుతె, భర్త సంతోషించడం పురాణాల్లో కూడా లేదు. మీరుమాత్రం మహదానందం పొందుతున్నారు.

రఘు: ఆగు, ఏమంటున్నావ్. మాతృప్రేమకి, మానభంగానికి పొలిమేరలేనా తెలియని నీవు మనిషివికావు. ఆచారాల్లో మగ్గిపోతున్న దున్నపోతువి. నన్ను నా తల్లిని నానా మాటలాడి బ్రతికుండగా మా గుమ్మం తొక్కనివ్వనని పెద్దమాటలు చెప్పి, నిన్ను తీసుకెళ్ళి ఏడాదుంచుకొని ఊరివారిమాటలు పడలేక నిన్ను ఒదిలిపించుకుందామని నా మీద అభిమానం ఉన్నట్లు, యిక్కడకు నిన్ను పంపించేశాడు నీ తండ్రి. చనిపోయిన మా అమ్మకోసం అగ్నిహోత్రంసాక్షికంగా పెండ్లాడానని నిన్ను పోనీ అని ఏలుకుంటున్నాను.

శారద: నా కెదురుగుండా కొరతవేసినట్టు నీ వెందుకురా! వెళ్లు. నీ కడుపు నిండిందిగదా! మా దాంపత్యానికి విడాకులిచ్చేవు!

రఘు: ఆడదానివి, వాడి ఆకలి తీర్చినదానివి, నీకు వాడిమీద పుత్రవాత్సల్యం ఉండాలి. లేదుసరికదా, సంసారానికి ఎసరు పెట్టాడని నిందించడం మంచిదా? నీకు ఒక్కమాట చెప్తున్నాను విను. మన చనిపోయిన బాబు, మమకారం తీరక వచ్చి మనల్ని చూచి, ఆకలి తీర్చుకొని వెళుతున్నట్టుంది నాకు. యీరోజు మన జీవితంలో శుభోదయం. ఈరోజుల్లె యివె మనుధర్మశాస్త్రాలు.

శారద: భార్య శీలానికి అవమానం తెచ్చిన, ప్రతీ వికారివాణ్ణి పుత్రునిగా చూసె భర్తతో నేను కాపురం చెయ్యను. నేను మా ఊరు వెళతా. నన్ను పంపించి మీరు మీ యిష్టం వొచ్చినట్లు వర్తించండి.

రఘు: నీ తండ్రి నిన్ను మరి గుమ్మం తొక్కనివ్వడు. నీకు ఊరెక్కడుంది? మా అమ్మముఖం చూచి, ధర్మానికి కట్టుపడి, నేనె నిన్ను భరించగలను. చిన్నపిల్లవు కావు. అన్నీ ఆలోచించుకొని మరి అను.

శారద: అన్నీ ఆలోచించుకొనె యీమాట అంటున్నాను.

రఘు: మళ్ళా వస్తె నేను కూడా ఏలుకోను సుమా?

శారద: మా తండ్రి రానీకపోతె నుయ్యో గొయ్యో చూచుకుంటాను. కాని యిక్కడ మరి ఉండను.

రఘు: కొంత స్థిమితపడి ఆలోచించుకు మరీ చెప్పు.

శారద: యీవాళ మెయిలుకి నన్ను పంపించకపోతే నేనిక్కడె ఆత్మహత్య చేసుకుంటాను.



SWASTIK